




**Students are Taking Written Test**



**Students are Taking Written Test**

# ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ఎంపిక



ఇంటర్వ్యూలో పాల్గొన్న విద్యార్థులు

**తిమ్మాపూర్ :** మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలోని కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో 'థింక్ ట్యాంకర్స్' నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 10 మంది ఎంపికయినట్లు కళాశాల కార్యదర్శి ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డ్రైవ్‌లో శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, శ్రీచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలాజికల్ సైన్సెస్‌ల్లో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ విభాగం 150 మంది విద్యార్థులు పాల్గొనగా, తుది రౌండ్‌లో 10 మంది విద్యార్థులు ఎంపికయినట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి జీతం రూ. 2.5 నుండి 4 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ డ్రైవ్‌లో ప్రిన్సిపాల్స్ డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాద్‌రాజ్, సీడీసీ ఇన్‌చార్జి డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, కో–ఆర్డినేటర్స్ జి. రమేష్, కె. చంద్రసేనచారి, అశోక్, రవి చైతన్య, శ్రవణ్, రమణ, సందీప్, సాయి కృష్ణ, సదానందం, కుమారస్వామి ఉన్నారు.